

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్






నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట

గురువారం, ఫిబ్రవరి 12, 2026 పేజీలు: 4


# రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభంజనం

- ఎక్సైజ్ శాఖ పర్యటక టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- కొల్లాపూర్ మునిసిపాలిటీ లో పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి జూపల్లి



**కొల్లాపూర్ ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల భాగంగా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ పర్యటక టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తమ ఓటు హక్కును మునిసిపాలిటీలోని 14వ వార్డు లో ఉన్న బాలికల ఉన్నత పాఠశాలలో మంత్రి జూపల్లి కృష్ణారావు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వేయడానికి బూతులోకి ఓటు వేసిన తర్వాత అక్కడ ఉన్న ఎన్నికల ఏజెంట్కు కరచాలనం చేస్తూ వారితో మాట్లాడారు మంత్రి ఓటు వేసిన తర్వాత బయటికి వచ్చి చేతి వేళ్లకు ఇంకు ఉన్న వేళలో విలేకరులకు చూపిస్తూ తమ ఓటును వినియోగించుకున్నానని చేయించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభంజనం కొనసాగుతుందని 70 నుంచి 75% మున్సిపల్ స్థానాలను తైవాసం చేసుకోబోతుందని ధీమా వ్యక్తం చేశారు.

# జిల్లాలో మున్సిపల్ పోలింగ్ ఉత్సాహం

- భూత్పూర్, దేవరకద్రలో రికార్డు ఓటింగ్
- కార్పొరేషన్‌లో మోస్తరు స్పందన
- మొత్తం 69.5% పోలింగ్ నమోదు...
- గ్రామీణ పట్టణాల్లో ఓటర్ల జోరు, కార్పొరేషన్‌లో తక్కువ హాజరు
- ప్రజాస్వామ్య పండుగను జరుపుకున్న ఓటర్లు



మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి బ్యూరో ) : తెలంగాణలో జరిగిన మున్సిపల్ పోలింగ్‌లో భాగంగా మహబూబ్ నగర్ జిల్లాలో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లాలోని భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీల్లో రికార్డు స్థాయిలో ఓటింగ్ నమోదవగా, మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మోస్తరు పోలింగ్ నమోదైంది. అధికారిక గణాంకాల ప్రకారం జిల్లాలోని మూడు పట్టణ స్థానిక సంస్థల్లో కలిపి మొత్తం 2,16,675 మంది ఓటర్లకు గాను 1,50,580 మంది తమ ఓటు హక్కును వినియోగించుకుని సగటున 69.5 శాతం పోలింగ్ నమోదైంది. భూత్పూర్ మున్సిపాలిటీలో 12,064 మంది ఓటర్లకు గాను 10,204 మంది ఓటు వేయడంతో 84.58 శాతం పోలింగ్ నమోదైంది. దేవరకద్ర మున్సిపాలిటీలో

- మిగతా 2లో..



## నాగర్ కర్నూల్ జిల్లాలో 77.64 శాతం

# పోలింగ్ నమోదు

- ప్రశాంతంగా ముగిసిన మునిసిపల్ ఎన్నికల పోలింగ్
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





నాగర్ కర్నూల్ : ఫిబ్రవరి 11ప్రజా జ్యోతి

నాగర్ కర్నూల్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నిర్వహించిన పోలింగ్ ప్రక్రియ శాంతియుతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య ఉదయం 7:00 గంటలకే ప్రశాంతంగా పోలింగ్

- మిగతా 2లో..

# జిల్లాలో మున్సిపల్ పోలింగ్ ఉత్సాహం

10,070 మంది ఓటర్లలో 8,611 మంది ఓటు హక్కు వినియోగించుకుని 85.51 శాతం ఓటింగ్ నమోదు కావడం విశేషం. ఈ రెండు ప్రాంతాల్లో మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో కేంద్రాలకు తరలివచ్చి ప్రజాస్వామ్య పండుగలో పాల్గొన్నారు. మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మాత్రం 1,94,541 మంది ఓటర్లలో 1,31,765 మంది మాత్రమే ఓటు వేయడంతో 67.73 శాతం పోలింగ్ నమోదైంది. పట్టణ ప్రాంతాల్లో పని, వ్యాపారాల నిమిత్తం కొంతమంది ఓటర్లు హాజరు కాలేకపోవడం పోలింగ్ శాతంపై ప్రభావం చూపినట్లు అధికారులు తెలిపారు. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల రద్దీ కనిపించింది. మహిళలు, యువత, వృద్ధులు క్యూలలో నిలబడి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎక్కడా పెద్దగా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ కొనసాగింది. జిల్లా యంత్రాంగం వెబ్‌కాస్టింగ్, భద్రతా బందోబస్తు, ప్రత్యేక సదుపాయాలతో ఎన్నికలను కట్టుదిట్టంగా నిర్వహించింది. అధికారులు ప్రతి కేంద్రాన్ని పర్యవేక్షిస్తూ పోలింగ్ సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. గ్రామీణ, చిన్న పట్టణాల్లో ఓటర్ల స్పందన ప్రజాస్వామ్యంపై నమ్మకాన్ని చాటగా, కార్పొరేషన్ పరిధిలో మరింత చైతన్యం అవసరమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. “ఓటు హక్కే ప్రజాస్వామ్య బలం” అన్న నినాదాన్ని జిల్లావాసులు మరోసారి నిరూపించారు.



# నాగర్ కర్నూల్ జిల్లాలో 77.64 శాతం పోలింగ్ నమోదు





ప్రారంభమై సాయంత్రం 5:00 గంటల వరకు ప్రశాంతంగా ఎక్కడా కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలింగ్ సజావుగా సాగినట్లు కలెక్టర్‌స్పష్టం చేశారు. కలెక్టరేట్ నుండి ఆయా పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ద్వారా ఓటింగ్ తీరును, స్థానిక పరిస్థితులను ఎన్నికల పరిశీలకురాలు రాజ్యలక్ష్మి అదనపు కలెక్టర్ దేవ సహాయంలతో కలిసి ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరిగిందనికలెక్టర్ తెలిపారు. జిల్లాలోని కొల్లాపూర్,కల్వకుర్తినాగర్ కర్నూల్ మున్సిపాలిటీల పరిధిలో ఓటింగ్ నిర్వహణ కోసం అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసిందని మూడు మున్సిపాలిటీల 65 వార్డులకు జరిగిన ఎన్నికలకు 131 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా,భారీగా ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని అధికారులు ఎక్కడికక్కడ ఓటింగ్ ఆవశ్యకతను వివరిస్తూ వివిధ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు,ఫొటోలతో కూడిన ఓటరు స్లిప్పులను పంపిణీ చేయడం,బీ.ఎల్.ఓల తో హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేసి ఓటర్లకు వారి ఓటు ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉంది అనే విషయాన్ని తెలియజేసేలా చర్యలు తీసుకోవడంతో ఓటర్లు తరలివచ్చి ఓటుహక్కును వినియోగించుకున్నట్లుకలెక్టర్ తెలిపారు. ఓటరు ఐ. డీ కార్డు లేని వారు ఎన్నికల సంఘం ద్వారా ధృవీకరించిన 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని విస్తృతంగా ప్రచారం చేయడం సత్ఫలితాలు ఇచ్చిందని, పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అన్నీ సదుపాయాలు కల్పించి భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేయడం జరిగిందని,కొన్నికేంద్రాల్లో నిర్ణీతసమయం దాటినా లైన్లోఉన్నవారికిఓటర్లకు ఓటు వినియోగించుకునే అవకాశం కల్పించడం జరిగిందని,సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అదనపు పోలీసు బలగాల బందోబస్తు ఏర్పాటు చేసి వెబ్ క్యాస్టింగ్ జరిపించామని,మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ తీరును నిశితంగా పరిశీలన చేశారని,నిర్ణీతసమయంలో లైన్లలో నిలుచున్న వారికి కూడా ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఓటువేసే అవకాశం కల్పించామని అన్నారు. ఈ నెల 13న, ఉదయం 8.00 గంటల నుండి కట్టుదిట్టమైన ఏర్పాట్లతో ఓట్ల లెక్కింపును చేపట్టి ఫలితాలను వెల్లడించేలా విస్తృత చర్యలు చేపట్టామని,కౌంటింగ్ సందర్భంగా తప్పిదాలకుతావులేకుండా ఓట్ల లెక్కింపు జరపాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ మొత్తం శాంతియుతంగా ముగిసేలా జిల్లా యంత్రాంగం సమన్వయంతో చర్యలు చేపట్టిందని ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి గొడవలు,అపోహలు తలెత్తకుండా పోలీసు,రెవెన్యూ అధికారులతో కలిసి తగిన భద్రతా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. జిల్లా లో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ 77.64శాతం నమోదుఅయ్యిందని 3 మున్సిపాలిటీల్లో40028 పురుషులకు గాను 31046 మంది,
40728 మంది మహిళా ఓటర్లకు గాను 31657 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా,80757 మంది ఓటర్లకు గాను,62703మంది ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకున్నారనిఅన్నారు. ఓటింగ్ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు చేసి పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను సీల్ చేసి,పోలీసు బందోబస్తు మధ్యన స్ట్రాంగ్ రూమ్ కు తరలించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.




## శివ స్వాములకు అన్న ప్రసాద,అల్పాహారం పంపిణీ



**నాగర్ కర్నూల్ : ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి**
బిజినపల్లి మండల పరిధిలోని మంగనూరు గ్రామంలో మంగనూర్ యువత ఆధ్వర్యంలో కాలినడకన శ్రీశైలం వెళ్తున్న శివ స్వాములకు మరియు శివ భక్తులకు హనుమాన్ దేవాలయం ఆవరణలో అన్నప్రసాద పంపిణీ చేసారు. గతఐదు రోజులుగా ఈ అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. బుధవారం శివదీక్షపరుడు పుట్ట బాలరాజ్ మాధవి దంపతులు,పిట్టల భీమయ్య మనెమ్మ దంపతులు ఉదయం 550 మందికి ఉగ్గాని అల్పాహారం,మధ్యాహ్నం 1250 మందిశివ స్వాములకు అన్నప్రసాద పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంగనూరు యువత నాయకుడు షాగల అశోక్ మాట్లాడుతూ గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న అన్నప్రసాద పంపిణీ నేటితో పూర్తిఅయిందని,ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామస్తులకు,ద –తలకు పరమ శివుడు యొక్క కృపా కటాక్షాలు ఉంటాయ న్నారు. కార్యక్రమంలో గ్రామ యువత షాగల యాదయ్య,కురుమూర్తి, నిరంజన్,మావిళ్ళ శివ,కుమ్మరి తిరుమల్,2023-24 10వ, తరగతి బ్యాచ్ విద్యార్థులు,వివిధ ప్రాంతాల స్వాములు,భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా ఇరుముడి పూజ



**నాగర్ కర్నూల్ : ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎర్రగడ్డలోని సుబ్రమణ్య స్వామి దేవాలయంలో బుధవారం మల్లికార్జున సన్నిధానం శివ దీక్ష స్వాములు ఇరుముడి కార్యక్రమం వైభవంగా నిర్వహించినట్లు గురుస్వామి గుంపుల విజయకుమార్ తెలిపారు. గత మండలం రోజుల నుంచి శివదీక్ష తీసుకున్న 20 మంది శివ స్వాములు కుటుంబ సభ్యులు ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరంసామూహికంగా భోజన వితరణ నిర్వహించారు.
శివ దీక్ష స్వాములలు,శివ భక్తులు,కాలినడకన శ్రీశైలం పాదయాత్రతో వెళ్లారు మహాశివరాత్రి రోజు వరకు శ్రీశైలం చేరుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు రాంబాబు, ఆప్టికల్ చంద్రశేఖర్,తిరుపతయ్య,లోకేష్,శ్రీశైలం,మహేష్,శివ,శేఖర్ రామచందర్,గణపతి,శంకర్,రాము,శివ స్వాముల పాల్గొన్నారు.

## చెట్లను అమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ భర్త?

### చెట్ల నరికివేతకు కారణమైన సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్



**జడ్చర్ల, ఫిబ్రవరి 11, ప్రజా జ్యోతి**
జడ్చర్ల మండలంలో రోడ్డు వెంట ఇరువైపులా ఉన్న చెట్లను కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ మహిళా సర్పంచ్ భర్త వ్యాపారులకు అమ్ముకున్నారనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. స్థానికుల కథనం మేరకు... మండలంలోని ఒక గ్రామానికి చెందిన సంగెం సుజాత గోపాల్ రెడ్డి ఇటీవల గ్రామ సర్పంచిగా ఎన్నికయ్యారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల్సిన బాధ్యత ఉన్న సర్పంచ్ కుటుంబ సభ్యులే రోడ్ల వెంట హరితహారం కార్యక్రమంలో నాటిన చెట్లను, అలాగే రోడ్డు పక్కన ఉన్న చెట్లను నరికివేసి విక్రయించారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా చెట్ల నరికివేత జరిగిందని, దీనిపై ఫారెస్ట్ శాఖ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. చెట్ల నరికివేతకు ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని కారణమైన వారిపై జిల్లా కలెక్టర్ తక్షణమే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పెద్దాపూర్ గ్రామంలో ఇందిర మహిళా శక్తి భవన నిర్మాణానికి భూమి పూజ

**– గ్రామ సర్పంచ్ కేశమల్ల అనూష కృష్ణ**



**వెల్దండ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 11 :**
పెద్దాపూర్ గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవన నిర్మాణనికి గ్రామ సర్పంచ్ కేశ మల్ల అనూష కృష్ణ, ఉప సర్పంచ్ చెన్నోజు ప్రసాద్ చారిలు బుధవారం నాడు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కేశ మల్ల అనూష కృష్ణ మాట్లాడుతూ, గ్రామీణ మహిళలు కేవలం పొదుపు సంఘాలకే పరిమితం కాకుండా, స్వయం ఉపాధి, నిర్ణయఅధికారం కేంద్రలుగా ఎదగాలి అనే ఉదేశ్యంతో ప్రభుత్వం ఈ భవనాలు నిర్మిస్తుశీదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మండల ఏ ఇ సురేందర్ రెడ్డి, వెల్దండ ఏపీఎం, కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశ మల్ల కృష్ణ వార్డు సభ్యులు పల్సం శ్రీధర్ గౌడ్, కాటిక అంజయ్య, మాడుగుల నిరంజన్, మమత అనిల్ కుమార్, తిరుపతి నాయక్, రజిని జన్య నాయక్, మాజీ సర్పంచ్ విజయలక్ష్మి ప్రభాకర్ రెడ్డి, కాయతి యాదవ రెడ్డి, సుధాకర్ రెడ్డి,సంజీవ రెడ్డి, లింగ రెడ్డి, నర్సిరెడ్డి, పసుపుల రాఘవులు, కాగుల అయ్యన్న, శ్రీను నాయక్, పి సుధాకర్, అంజయ్య, ఆనందం, రవి నాయక్, మహిళా సంఘము సభ్యులు జంగమ్మ, పద్మ, ధనమ్మ, ప్రేమలత, లక్ష్మమ్మ, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## కొల్లాపూర్ మునిసిపాలిటీ ఎన్నికల పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



**కొల్లాపూర్ ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ కేంద్రంలో కొల్లాపూర్ మాజీ శాసనసభ్యులు దంపతులతో కలిసి ఓట్లు వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మునిసిపల్ ఎన్నికల ఓటు వినియోగించడానికి 16వ వార్డు పరిధిలో ఉన్న యుపిఎస్ పాఠశాల పోలింగ్ కేంద్రంలో మాజీ శాసనసభ్యులు దంపతులు తో కలిసి తమ ఓట్లను వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ. అనంతరం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 19 వార్డులలో ఉన్న ఓటర్లు తమ ఓటును భారత ప్రజాస్వామ్య బద్దంగా రాజ్యాంగబద్ధంగా వినియోగించుకోడానికి పోలింగ్ కేంద్రానికి వెళుతుంటే ఓటర్లను భయప్రాంతులకు గురి చేస్తున్న అధికార పార్టీ శ్రేణులు. బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఆరు గ్యారెంటీలు కాంగ్రెస్ ప్రభుత్వం అందించే అంతవరకు నిరంతరం ప్రజల పక్షాన నిలబడి బిఆర్ఎస్ పార్టీ పోరాటాలు ప్రజల సమస్యలను పరిష్కారం ప్రజలకు అందే వరకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు ప్రజల ముందుంటుందని మాజీ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రజలకు వివరించారు.




## మున్సిపల్ ఎన్నికలపై అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయి నిఘా

**– పలు పోలింగ్ కేంద్రాల తనిఖీ**

**– దేవరకద్ర నుంచి కార్పొరేషన్, భూత్పూర్ వరకు విస్తృత పర్యటన... ఎక్కడా పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు... వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సదుపాయాలపై ఆదేశాలు**



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**
మున్సిపల్ రెండవ సాధారణ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ బుధవారం మహబూబ్ నగర్ కార్పొరేషన్, దేవరకద్ర, భూత్పూర్ మున్సిపాలిటీల పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఉదయం తొలుత దేవరకద్ర మున్సిపాలిటీలో జడ్పీహెచ్ఎస్‌లో ఏర్పాటు చేసిన ఐదు పోలింగ్ స్టేషన్లు, ప్రభుత్వ జూనియర్ కాలేజీలోని ఆరు పోలింగ్ స్టేషన్లు, మీనుగోనిపల్లిలోని కేంద్రాలను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామిరెడ్డి, కమిషనర్ నరేష్ బాబుతో కలిసి తనిఖీ చేశారు. పోలింగ్ సిబ్బంది పనితీరు, ఈవీఎంల నిర్వహణ, ఓటర్ల సౌకర్యాలపై సమీక్షించి ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.అనంతరం మహబూబ్ నగర్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ హైస్కూల్ గాంధీ రోడ్, కుమ్మరివాడి, వీరన్నపేట పోలింగ్ కేంద్రాలను స్థానిక తహసిల్దార్ ఘన్సీరామ్, గిర్దావర్ సుదర్శన్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. వృద్ధులు, దివ్యాంగులకు వీల్‌చైర్ సౌకర్యం కల్పించి సులభంగా ఓటు వేయేలా మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని నర్సింగాపూర్ పాఠశాల పోలింగ్ కేంద్రంతో పాటు మహబూబ్ నగర్ పట్టణంలోని ఉర్దూ పాఠశాల, ఎంవిఎస్ డిగ్రీ కాలేజ్, ఏఆర్ టాలెంట్ పాఠశాల, శ్రీ సత్యసాయి విద్యాలయం, గాంధీ రోడ్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కేంద్రాలను కూడా సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు.పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంత వాతావరణం కొనసాగుతోందని, ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.

## అనాధ శవానికి అంత్యక్రియలు చేసి మానవత్వం చాటుకున్న ఇటిక్యాల కానిస్టేబుల్ మహేష్





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 11:**
అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ పరిధిలోనున్న ఎన్ హెచ్ 44 హైవే బస్ స్టాప్ లో గుర్తుతెలియని అనాధ అడ మనిషి చనిపోయిన విషయం పరిశుద్ధ కార్మికులు గ్రామ సర్పంచ్ కు సమాచారం ఇవ్వగా అట్టి సమాచారం ఇటిక్యాల ఎస్ ఐ.కె.రవి కి తెలపగా అట్టి విషయం ఎస్ఐ.కానిస్టేబుల్ మహేష్ కి తెలపడంతో వెంటనే అక్కడీకి చేరుకొని గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికులు తిరుమల్,కృష్ణయ్యలను పిలిచి గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా తీసుకెళ్లి స్మశానంలో అంతక్రియలు చేసి మనవత్వం చాటుకున కానిస్టేబుల్ మహేష్ మాట్లాడుతూ..ఈమె గత 6 నెలలుగా ఎర్రవల్లిలో బస్ సెల్టర్ లో పడుకునేదని స్థానికులు తెలిపారు అని తెలపడం జరిగింది.ఈకార్యక్రమంలో సర్పంచ్ అనిత కృష్ణసాగర్ గ్రామ పెద్దలు ధర్మారెడ్డి,చికెన్ భాష,దశరథం సాగర్,శివ ఇటిక్యాల పోలీస్ కానిస్టేబుల్ మహేష్, తదితరులు ఉన్నారు.

## అంబులెన్స్ లోనే సురక్షిత ప్రసవం.

## 108 సిబ్బంది అప్రమత్తతతో తల్లి శిశువు క్షేమం.


**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**
మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్నటువంటి 108 అంబులెన్స్ సిబ్బంది చూపిన అప్రమత్తత నైపుణ్యంతో యాపర్ల గ్రామానికి చెందిన భూమిక పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణీ 108 అంబులెన్స్ కి ఫోన్ కాల్ చేసిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఆసుపత్రికి వెళుతున్న సమయంలో పురిటి నొప్పులు మరింత ఎక్కువ కావడంతో అంబులెన్స్ లోనే ప్రసవం నిర్వహించవలసిన పరిస్థితి ఏర్పడింది అని ఈఎంటి రాములు అన్నారు. ఈఎంటి రాములు మరియు డ్రైవర్ మైనుద్దీన్ ఎలాంటి ఆందోళనకు గురికాకుండా అంబులెన్స్ లో అందుబాటులో ఉన్న వైద్య పరికరాలతో చాకచక్యంగా సురక్షిత ప్రసవం నిర్వహించారు అనంతరం తల్లి నవజాత శిశువుకు జన్మనిచ్చారు అవసరమైన ప్రాథమిక వైద్యం అందించి సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు ప్రస్తుతం తల్లి శిశువు ఇద్దరు ఆరోగ్యంగా ఉన్నారు అని వారు అన్నారు 108 అంబులెన్స్ సిబ్బంది సేవలను జిల్లా మేనేజర్ మోహన్ బాబు అభినందిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ప్రాణ రక్షణలో 108 సేవలు కీలకపాత్ర పోషిస్తున్నాయని వారు తెలిపారు



# ప్రశాంత ఎన్నికలకే ప్రాధాన్యం

**- కుటుంబ సమేతంగా ఓటు వేసిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**
**- ప్రతిభా జూనియర్ కళాశాలలో ఓటింగ్**
**- "ఎన్నికల తర్వాత అందరం ఒక్కటే" ప్రజాస్వామ్యాన్ని బలపర్చాలని పిలుపు**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి బ్యూరో ) :** మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. నగరంలోని పద్మావతి కాలనీలో ఉన్న ప్రతిభా జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ నెం.96లో భార్య ప్రసన్నతో కలిసి ఓటు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్పొరేషన్‌గా అభివృద్ధి చెందిన మహబూబ్‌నగర్‌కు ఇది తొలి ఎన్నికలని, పట్టణ అభివృద్ధికి కట్టుబడి పనిచేసే నాయకత్వాన్ని ప్రజలు ఎన్నుకోవాలని సూచించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనదని, ప్రతి ఒక్కరూ తమ ఓటును బాధ్యతగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.
ఎన్నికలు ఈరోజుతో ముగుస్తాయని, రేపటి నుంచి అందరం అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉండాలని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు, నాయకులు ఉద్రిక్తతలకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా




సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు నిర్భయంగా, స్వేచ్ఛగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహా రెడ్డి, 22వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి ప్రవీణతో పాటు నాయకులు రఘురామిరెడ్డి, రామేశ్వర్ రెడ్డి, రమేష్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల కట్టుదిట్టమైన బందోబస్తుతో ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు

**- కౌంటింగ్ పూర్తయ్యే వరకు ఎన్నికల నియమావళి**
**- ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**
**- స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత 24 గంటల నిఘా**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి బ్యూరో ) :** మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికలు పోలీసుల పకడ్బందీ భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయని జిల్లా పోలీసు శాఖ వెల్లడించింది. మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎన్నికల ప్రక్రియ పూర్తయిందని పేర్కొంది.జిల్లా ఎస్పీ దరావత్ జానకి పర్యవేక్షణలో ముందస్తు ప్రణాళికతో సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాల మోహరింపు, ఫ్లాగ్ మార్చ్‌లు, మొబైల్ పట్రోలింగ్, క్విక్ రెస్పాన్స్ టీమ్‌లు, సీసీ కెమెరాల నిఘా వంటి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేసి ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకునే వాతావరణాన్ని కల్పించారు.పాలమూరు యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి రిసెప్షన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను ఎస్పీ స్వయంగా సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రతా వ్యవస్థ, 24 గంటల సీసీ కెమెరా పర్యవేక్షణ, నిరంతర బందోబస్తు కొనసాగించాలని అధికారులకు



ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలింగ్ ముగిసినా కౌంటింగ్ పూర్తయ్యే వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోనే ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సమయంలో చట్టవిరుద్ధ చర్యలు, గందరగోళాలు లేదా శాంతిభద్రతలకు భంగం కలిగించే కార్యకలాపాలకు తావు ఇవ్వబోమని హెచ్చరించారు. నియమావళిని ఉల్లంఘించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎన్నికల నిర్వహణలో సహకరించిన ప్రజలకు జిల్లా పోలీసు శాఖ కృతజ్ఞతలు తెలియజేసింది.

## కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్న మారేపల్లి సురేందర్ రెడ్డి



**-- ప్రజాస్వామ్యానికి ప్రాధాన్యమివ్వాలని పిలుపు**
**- 25వ డివిజన్ భగీరథ కాలనీలో ఓటింగ్...**
**ప్రతి ఓటు విలువైనదే అంటూ ప్రజలకు సందేశం**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి బ్యూరో ) :** మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 25వ డివిజన్ భగీరథ కాలనీలో మారేపల్లి సురేందర్ రెడ్డి (ఎంఎస్ఆర్) కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రానికి కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి ఓటు వేసిన ఆయన ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని తెలిపారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, మంచి నాయకత్వాన్ని ఎన్నుకోవడం ద్వారా అభివృద్ధికి దోహదపడాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కు కేవలం హక్కే కాకుండా బాధ్యత కూడా అని పేర్కొన్నారు. స్థానికులు, కార్యకర్తలు ఆయనను ఆత్మీయంగా పలకరించగా, ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సూచించారు. భగీరథ కాలనీలో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

## కొల్లాపూర్ మునిసిపల్ కోటపై కాంగ్రెస్ జెండా
### సరే రిపోర్ట్ ప్రజల అభిప్రాయం.

**కొల్లాపూర్ ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి** కొల్లాపూర్ మునిసిపాలిటీ 19 వార్డులలో ఎలక్షన్ పై ప్రజల అభిప్రాయం సేకరణ మేరకు ప్రజా జ్యోతి పత్రిక చేసిన సర్వేలో కాంగ్రెస్ పార్టీ 13 మున్సిపాలిటీ వార్డులను కైవసం చేసుకుంటుందని సరే రిపోర్ట్ ప్రజాల అభిప్రాయం. టిఆర్ఎస్ పార్టీ 6 మున్సిపాలిటీ వార్డులను కైవసం చేసుకుంటుందని సర్వే రిపోర్ట్ వార్డులలో ఉన్న ప్రజల అభిప్రాయ సేకరణ సర్వేలో ఉన్నది. అనంతరం కొల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ పదవి ని కైవాసం చేసుకోబోతున్న కాంగ్రెస్ పార్టీ. మునిసిపల్ ఎన్నికల్లో మూడు పార్టీలు 19 వార్డులలో పోటీపడ్డాయి. భారతీయ జనతా పార్టీ మాత్రం ఓటు బ్యాంకు ముందు భవిష్యత్ కొరకు ప్రయత్నించినది. అనంతరం13వ తేదీన మునిసిపల్ ఓట్ల కౌంటింగ్ జరుగుతుంది. 16వ తేదీన మునిసిపల్ చైర్మన్ పదవి స్వీకరణ జరుగుతుంది.

## 11వ వార్డులలో 84.30% పోలింగ్ నమోదు
### గుండ్రాతి స్వప్న శిల్ప కిరణ్ తేజ గౌడ్



**కొల్లాపూర్ ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి** కొల్లాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని ఉన్న 11వ వార్డులో ఓటర్లు 84.30% పోలింగ్ కోట్లు నమోదు 956 పోలింగ్ నమోదు కావడం జరిగింది 11 వ వార్డులో ఉన్న ఓటర్లు తమ ఓటును ఓటింగ్ లో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్న ప్రతి ఓటర్ మహర్షి లకు గుండ్రాతి స్వప్న శిల్ప కిరణ్ తేజ గౌడ్ కృతజ్ఞతలు తెలియపరిచారు. అనంతరం వారం రోజులపాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిద్రాహారాలు లేక పగలు రాత్రి కష్టపడిన పార్టీ శ్రేణులకు నిరంతరం నా గెలుపు కొరకు నాతో తిరుగుతూ పార్టీ గెలుపు కొరకు కృషి చేసిన 11వ వార్డులో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు కార్యకర్తలకు యువకులకు అభిమానులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియపరచుకున్న గుండ్రాతి స్వప్న శిల్ప కిరణ్ తేజ గౌడ్.

## 13వ వార్డులలో 89% పోలింగ్ నమోదు
### వంగ అనూష రాజశేఖర్ గౌడ్



**కొల్లాపూర్ ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి** కొల్లాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని ఉన్న 13వ వార్డులో ఓటర్లు 89% పోలింగ్ కోట్లు నమోదు889/ 995 పోలింగ్ నమోదు కావడం జరిగింది 13 వ వార్డులో ఉన్న ఓటర్లు తమ ఓటును ఓటింగ్ లో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్న ప్రతి ఓటర్ మహర్షి లకు వంగ అనూష రాజశేఖర్ గౌడ్ కృతజ్ఞతలు తెలియపరిచారు. అనంతరం వారం రోజులపాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిద్రాహారాలు లేక పగలు రాత్రి కష్టపడిన పార్టీ శ్రేణులకు నిరంతరం నా గెలుపు కొరకు నాతో తిరుగుతూ పార్టీ గెలుపు కొరకు కృషి చేసిన 11వ వార్డులో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు కార్యకర్తలకు యువకులకు అభిమానులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియపరచుకున్న వంగ అనూష రాజశేఖర్ గౌడ్.